ఘనంగా గణతంత్ర వేడుకలు



అద్దంకి కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి



పర్చూరు: విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న తహసీల్దార్ బ్రహ్మయ్య



చీరాల ఆర్డీవో కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఆర్డీఓ చంద్రశేఖర నాయుడు



చీరాల మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

చీరాల టౌన్: మహనీయుల త్యాగాలు, పోరాటాలతో సాధించిన గణతంత్ర దినోత్సవాన్ని ప్రజలు మరువ కూడదని, మహనీయుల అడుగుజాగడల్లో అందరు పయనించాలని తహసీల్దార్ జి.మహేశ్వరి అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం చీరాల ఆర్డీవో కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆర్డీవో తూమాటి చంద్రశేఖర నాయుడు ఎగురవేశారు. సర్వే ఇన్స్పెక్టర్ జీవీ ముసలయ్య, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కుర్రా గోపీకృష్ణ ఎగుర వేశారు. డీటీ దేవతోటి అర్జున్, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఏపీఎం మధుసూధనరావు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు. ఎంపీడీవో శివసుబ్రమణ్యం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈవో ఆర్డీ రామకృష్ణ, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: భారత గణతంత్ర వేడుకలను చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అద్దంకిలోని కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి డి. వెంకట నాగ లక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జడ్జి మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నింటిలో భారత రాజ్యాంగం అతి పెద్దదన్నారు. రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ ఏ . సుబ్బరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ డి. రవీంద్ర, తాహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీచరణ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సింగయ్య దేశనాయకులకు నివాళులు అర్పించారు.

స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధకృష్ణమూర్తి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు, బల్లికురవ, సంతమాగులూరు, కొరిశపాడు, పంగులూరు మండల కన్వీనర్లు అద్దంకి మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్‌లు, వార్డు ఇన్‌చార్జిలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్వర్ణలో బహుమతులు అందిస్తున్న దాతలు, ఉపాధ్యాయులు

మేదరమెట్ల: కొరిశపాడు మండల కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు గణతంత్ర వేడుకల్లో పాల్గొని త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. మేదరమెట్ల పోలీసు స్టేషన్ వద్ద అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, ఎస్సై మహ్మద్ రఫీ మరియు సిబ్బందితో కలిసి మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు.

పర్చూరు(చినగంజాం): తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి. బ్రహ్మయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. ఉప్పుటూరు ఎస్టీ వసతి గృహంలో విద్యార్థులకు రాత పుస్తకాలు,పెన్నులు, ప్యాడ్లు అందించారు. సపోర్ట్ అధ్యక్షుడు తేళ్ళరమేష్ చంద్ర, కార్యదర్శి కోమటి ఆంజనేయులు, సభ్యులు కొల్లా నరేంద్ర కుమార్, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోట హరిబాబు, నర్రా వెంకట్, కోట శ్రీనివాసరావు, పాటోలు వెంకన్న, కోడూరి సుబ్రహ్మణ్యాచారి, పోలిశెట్టి చంద్రం, దండా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చినగంజాం: తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఏ. శ్రీనివాసమూర్తి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శీలం రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. పలు పాఠశాలల్లో కార్యక్రమాలు జరిగాయి.

ఇంకొల్లు(చినగంజాం): మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జి. శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎస్. వెంకటరత్నం జెండా ఆవిష్కరించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేటపాలెం: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పార్వతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణలో ఎంపీడీఓ ఎం. రాజేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎం. వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ జగదీష్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.



కారంచేడు: కొడవలివారిపాలెంలో దేశనాయకుల వేషధారణలతో విద్యార్థులు

కారంచేడు: కారంచేడు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ కె. నేతాజీ, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వి. వెంకట్రావు, ఎమ్మార్సీలో ఎంఈఓ ఎంవీ సత్యన్నారాయణలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇన్‌చార్జ్ తహసీల్దారు అనిత, పీఆర్ జేఈ సీహెచ్ రామచంద్రుడు పాల్గొన్నారు.

చీరాల అర్బన్: 108 జోనల్ మేనేజర్‌గా పనిచేస్తున్న పిర్ల శివరాకేష్ ఉత్తమ జోనల్ మేనేజర్‌గా జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి చేతుల మీదగా ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. పలువురు అభినందనలు తెలిపారు.

చీరాల: గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం జరిగిన వేడుకల్లో చీరాల పోలీసులు.. కలెక్టర్ జె.వెంకటమురళి, ఎస్పీ తుషార్ డూడి చేతుల మీదగా ప్రశంస పత్రాలను అందుకున్నారు. చీరాల డీఎస్పీ మహమ్మద్ మొయిన్, చీరాల ఒన్‌టౌన్ సీఐ ఎం.శ్రీనివాసరావు, చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు వీరిలో ఉన్నారు.

కారంచేడు: మండలంలోని స్వర్ణ జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు, కేశం రామకోటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ నుంచి ప్రొఫెసర్ తిరుమలశెట్టి రంగారావు పాఠశాలలో బహుమతులు అందించారు.

మార్టూరు: స్థానిక ఇసుక దర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవంచ ఎమ్మెల్యే ఏలూరి జన్మదిన స్వామి పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, డోలా బాల వీరాంజనేయ స్వామి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తు మాల అశోక్ రెడ్డి పర్చూరు శాసనసభ్యుడు ఏలూరి తో కలిసి ఏలూరు క్యాంపు కార్యాలయంలో నూతనంగా నిర్మించిన ఫిట్ నెస్ సెంటర్ను ప్రారంభించారు.



అద్దంకి: కలెక్టర్ చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న ఎంపీడీఓ, ఈవోపీఆర్డీ

చీరాల అర్బన్: స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ జెండా ఆవిష్కరణ చేశారు. ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పాల్గొన్నారు.

చీరాల రూరల్ : ఆ త్యాగధుల త్యాగనిరతిని ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం. సుధ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం కోర్టు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహన, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ నిషాద్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేషబాబు పాల్గొన్నారు. చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.

అద్దంకి: గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక ఎన్టీఆర్ నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం కోట అంజమ్మ, కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు, పాల్గొన్నారు. ఆర్టీసీ డిపోలో మొక్కలు నాటారు.



చీరాల : కోర్టు ప్రాంగణంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన న్యాయమూర్తులు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వేటపాలెం తహసీల్దార్ పార్వతి

చీరాల రూరల్ : బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళీ చేతులు మీదుగా షాడోస్ సంస్థ నిర్వాహకులు రాజా సాల్మన్ ఆదివారం ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. పలువురు అభినందించారు.



కొరిశపాడు మండల కార్యాలయంలో..



మేదరమెట్ల పోలీసుస్టేషన్ వద్ద..



చినగంజాం: జెండా ఆవిష్కరణ నిర్వహిస్తున్న తహసీల్దార్ ప్రభాకరరావు



సెయింట్ ఆన్స్ కాలేజీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్

క్లుప్తంగా

పార్టీని బలోపేతం చేసేందుకు కృషి

- పర్చూరు నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గాదె మధుసూదన రెడ్డి



ఇంకొల్లు మండల పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహిస్తున్న ఇన్‌చార్జ్ గాదె మధుసూదన రెడ్డి

ఇంకొల్లు(చినగంజాం): పర్చూరు నియోజక వర్గ పరిధిలో వైఎస్సార్ సీపీని బలోపేతం చేసేందుకు కలిసి కట్టుగా కృషి చేద్దామని పర్చూరు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గాదె మధుసూదన రెడ్డి అన్నారు. గుంటూరులోని ఆయన నివాస గృహంలో ఆదివారం నియోజకవర్గంలోని ఇంకొల్లు మండల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంకొల్లు మండలంలో పార్టీ పరిస్థితులు, నాయకులు, కార్యకర్తలు వారి స్థితిగతులు తదితర అంశాల గురించి ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు, మాజీ జెడ్పీటీసీ భవనం శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు చిన్ని పూర్ణారావు, నూతలపాటి బలరాం, ఎలియాజర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదికకు పద్మశ్రీ రావడంపై హర్షం



విజయనగర్‌కాలనీలో కేకు కట్ చేసి ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

చీరాల రూరల్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడంపై కారంచేడు పోరాట బాధిత గ్రామం విజయనగర్ కాలనీ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయనగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, మాదిగ ఉద్యోగులు బాణసంచా టపాసులు కాల్చి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుడ్డు వందనం మాట్లాడారు. మందా కృష్ణ 30 ఏళ్లపాటు సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ద్వారా మాదిగలకు ఆత్మగౌరం పెంచారని చెప్పారు. ఆయన చేసిన పోరాటాల ఫలితంగా ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్, వితంతువులు పెన్షన్ వంటివి వచ్చాయని చెప్పారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించి ఎస్సీల్లోని 59 ఉపకులాలకు న్యాయం చేశారని చెప్పారు. వాటన్నింటినీ గుర్తించి కేంద్ర ప్రభుత్వం మందా కృష్ణకు పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందని చెప్పారు. దుడ్డు వెంకటేశ్వర్లు, కొమ్మూరు లైమన్, తేళ్ల వంశీ, తేళ్ల రాంబాబు, దుడ్డు నాగేశ్వరరావు, చింటూ, క్రాంతి, ఉసురుపాటి ముసలయ్య, పిల్లి మధు, రవీంద్ర, యేహోను పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ రావటంపై అద్దంకిలోని ఎంఈఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆదివారం రాత్రి బాణసంచా కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఎంఈఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

మార్టూరులో రైతు సంఘం నిరసన ర్యాలీ



మార్టూరులో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

మార్టూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ మండల కేంద్రం మార్టూరులో రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక గన్నవరం సెంటర్ నుంచి నాగరాజు పల్లి సెంటర్ వరకు మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ నల్ల చట్టాల రద్దుతో పాటు విద్యుత్ చట్టం సవరణ చేయాలని, స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేస్తూ రైతులకు గిట్టుబాటు ధరలు ప్రకటించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వి కృష్ణమూర్తి, పి. నాగేశ్వరరావు,జి. మోహన్రావు, వై. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

18 మద్యం సీసాలు స్వాధీనం

వేటపాలెం: వేటపాలెం మండలంలో ఎక్సైజ్ దాడులు నిర్వహించి 18 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన చల్లారెడ్డి పాలెం వద్ద ఒంగోలు నుంచి చీరాల హైవే రోడ్డులో ఆదివారం జరిగింది. పిట్టు నాగార్జున అనే వ్యక్తి వద్ద వీటిని గుర్తించారు. చీరాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రొహిబిషన్.. ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, బి. శ్రీహరి, సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.



ప్రశంసపత్రాన్ని అందుకుంటున్న డీఎస్పీ మహమ్మద్ మొయిన్



ప్రశంసపత్రాన్ని అందుకుంటున్న రూరల్ సీఐ శేషగిరిరావు



బల్లికురవలో పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీడీఓ



అద్దంకి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న బల్లికురవ డీటీ



ప్రశంసపత్రం తీసుకుంటున్న యద్దనపూడి తహసీల్దారు రవికుమార్



కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న ఏడీఏ మోహనరావు



కారంచేడు: కలెక్టర్ వెంకటమురళి నుంచి ప్రశంస పత్రంను తీసుకుంటున్న తేజ



ప్రశంసపత్రాన్ని అందుకుంటున్న ఒన్‌టౌన్ సీఐ శ్రీనివాసరావు



పర్చూరు: కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న సుధారాణి

ఉత్తమ సేవలకు ప్రశంస

బల్లికురవ: కలెక్టర్ జె. వెంకటమురళీ ఎస్పీ తుషార్‌డూడీ చేతుల మీదుగా బల్లికురవ ఎస్సై జీవీ చౌదరి, తహసీల్దార్ కార్యాలయంలో రిసర్వే డీటీ ప్రహర్ష పెద అంబడిపూడి ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యం. భాస్కర్‌రెడ్డి ప్రశంస పత్రాలు అందుకున్నారు. స్థానిక నేతలు, అధికారులు అభినందనలతో ముంచెత్తారు.

చినగంజాం: ఉత్తమ తహసీల్దార్‌గా చినగంజాం తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి చేతుల మీదుగా ఆదివారం బాపట్లలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అందుకున్నారు. తహసీల్దార్ అవార్డు అందుకోవడం పట్ల కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

పర్చూరు(చినగంజాం): పర్చూరు తహసీల్దార్ కార్యాలయంలో డీటీగా పనిచేస్తున్న సుధారాణికి ఉత్తమ డిప్యూటీ తహసీల్దార్‌గా అవార్డు లభించింది. కలెక్టర్ వెంకట మురళి అందించారు. సుధారాణికి ఉత్తమ డిప్యూటీ తహసీల్దార్ అవార్డు వావడం పట్ల కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

పర్చూరు(చినగంజాం): పర్చూరులో వ్యవసాయ సంచాలకులుగా పనిచేస్తున్న మోహనరావుకు ఉత్తమ ఏడీఏ అవార్డు లభించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్ల కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదుగా ఆయన ఆదివారం అవార్డు అందుకున్నారు.

యద్దనపూడి: ఉత్తమ సేవలందించినందుకు ఉద్యోగులకు కలెక్టర్ జె. వెంకటమురళి బాపట్లలో ప్రశంసపత్రాలు అందించారు. యద్దనపూడి మండల తహసీల్దారు కాకి రవి కుమార్, రీసర్వే డీటీ ఎస్‌బీకే విష్ణుప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ తెలగతోటి భాస్కర్‌రావు, పూనూరు గ్రామ వీఆర్వో వసంతరావు, యనమదల విలేజ్ సర్వేయర్ లిల్లీ గ్రేస్, చిమటవారిపాలెం వీఆర్ఏ పి. మాధవి తదితరులు అందుకున్నారు. అలాగే తహసీల్దారు రవికుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మినారాయణ, పీహెచ్‌సీలో వైద్యాధికారి శ్రీహర్ష, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ-2 గోపి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రత్నకుమారి జాతీయజెండాలు ఆవిష్కరించారు.

అద్దంకి రూరల్: అద్దంకి మండలం మోదేపల్లి క్లస్టర్‌లో పనిచేస్తున్న తుళ్ళూరి శ్రీనివాసరావు ఉత్తమ వెలుగు కోఆర్డినేటర్‌గా ఎంపికయ్యారు. రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఆదివారం బాపట్లలో జరిగిన కార్యక్రమాల్లో పీడి పద్మ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

అద్దంకి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా పనిచేస్తున్న శింగయ్య, ఈఓపీఆర్డిగా విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

చీరాల టౌన్: రెవెన్యూశాఖ సేవలను సత్వరంగా ప్రజలకు అందించడంతో పాటు ఉత్తమ సహాయ ఎన్నికల అధికారిగా విశేష సేవలను ప్రజలకు అందించి చీరాల మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రతిభ చూపిన తహసీల్దార్ కుర్రా గోపీకృష్ణకు ఉత్తమ తహసీల్దార్ అవార్డు అందుకున్నారు. చీరాల తహసీల్దార్‌గా పనిచేస్తున్న గోపీకృష్ణకు శనివారం ఉత్తమ సహాయ ఎన్నికల అవార్డు, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఆదివారం గణతంత్ర వేడుకల్లో మరోసాకీ ఉత్తమ తహసీల్దార్ అవార్డు, ప్రశంస పత్రాన్ని కలెక్టర్ వెంకట మురళీ చేతుల మీదుగా అందుకున్నారు.

కారంచేడు: కారంచేడు రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఆర్. తేజకు బాపట్ల కలెక్టర్ జి. వెంకటమురళీ చేతల మీదగా ఉత్తమ సేవా పురస్కారం లభించింది. పలువురు అభినందించారు.

బల్లికురవ: స్థానిక పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కుసుమ కుమారి, తహసీల్దార్ రవినాయక్ , ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుధాకర్తోపటు పలువురు జెండాలు ఆవిష్కరించారు.





కలెక్టర్ చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న తహసీల్దార్ ప్రభాకరరావు, శివరాకేష్





ఉత్తమ తహసీల్దార్ అవార్డును స్వీకరిస్తున్న తహసీల్దార్ గోపీకృష్ణ , ఉత్తమ సేవా అవార్డు అందుకుంటున్న రాజా సాల్మన్



ఇంకొల్లు: తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వెంకటరత్నం



అద్దంకి: పీడీ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకుంటున్న వెలుగు కోఆర్డినేటర్